మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూరులో విద్యుత్ స్తంభాల తొలగింపు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, ఫిబ్రవరి 22 : మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయనున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాల తొలగింపు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికే రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నందున మున్సిపాలిటీ తీర్మానం మేరకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇండ్లు కోల్పోతున్న వారు త్వరగా తొలగించుకొని సహకరించాలన్నారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని నాటేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పనులను వేగంగా పూర్తి చేసి రోడ్డు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కవిత, స్వామి, కుమార స్వామి, సుజాత, కమిషనర్ శ్రీకాంత్, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా చింతల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినం

జన్మదిన కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 22 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను భువనగిరి బైపాస్‌లో గల దీప్తి హోటల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల యువసేన నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భాగంగా ఉదయం రాయగిరి క్రాస్‌రోడ్డు వద్ద భారీ బైక్ ర్యాలీ చేపట్టి పటాకులు కాల్చారు. క్రేన్ సాయంతో భారీ గజమాలను చింతల వెంకటేశ్వర్‌రెడ్డికి వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జన్మదినోత్సవం సందర్భంగా చింతల వెంకటేశ్వర్‌రెడ్డి సహృదయ అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అభిమానులు, కార్యకర్తల నడుమ జన్మదిన కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహేందర్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, మండల కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేశ్‌యాదవ్, మాజీ సర్పంచులు జిలుగు సతీశ్‌పవన్, అంకర్ల మురళీ, పంజాల సురేశ్‌గౌడ్, చిన్నం శ్రీనివాస్, బోయిని పాండు, తాజ్‌పూర్ గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, కార్యక్రమ నిర్వాహకులు సామ రాజేందర్‌రెడ్డి, కుతాడి సురేశ్, వల్లపు విజయ్, ఎలిమినేటి మహేందర్‌రెడ్డి, గాజుల నవీన్, మోతె మనోహర్, బాలరాజు, అఖిల్‌యాదవ్, వినోద్, వెంకటేశ్ పాల్గొన్నారు.

కనులపండువగా మినీ మేడారం జాతర

సమ్మక్క, సారలమ్మలకు మొక్కులు తీర్చుకునేందుకు వస్తున్న భక్తులు

● సీతారాంపురంలో గద్దెపైకి వచ్చిన సమ్మక్క

● నేడు దర్శనం ఇవ్వనున్న సమ్మక్క-సారలమ్మ

గుండాల, ఫిబ్రవరి 22 : మండలంలోని సీతారాంపురంలో మినీ మేడారం జాతర కనుల పండువగా కొనసాగుతోంది. బుధవారం రాత్రి సారలమ్మ మాసాన్‌పల్లి నుంచి గద్దెపైకి చేరుకోగా, గురువారం పూజారి వట్టిపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో కోయ సంప్రదాయ రీతిలో ఎర్రబోళ్లగట్టు నుంచి డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ అట్టహాసంగా సమ్మక్క గద్దెకు చేరుకున్నది. అంతకు ముందు గ్రామస్తులు అమ్మవార్లకు లంక బోనాలు తీసుకొచ్చారు. భక్తుల రాకతో మినీ మేడారం జాతర జనసంద్రంగా మారింది.

భక్తులు నిలువెత్తు బంగారం, ఒడి బియ్యం, పసుపు, కుంకుమ, గాజులు, తల నీలాలు సమర్పించారు. నేడు సమ్మక్క-సారలమ్మ, పడిగిద్దరాజు, గోవిందరాజు, జంపన్న భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. దర్శనానికి వస్తున్న భక్తుల కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

● భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 22 : మనిషి దైనందిన జీవితంలో మానసిక ప్రశాంతత కోసం భక్తిభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గంగసానిపల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మనిషి అన్నివిధాలా పరివర్తన చెందుతాడని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, ఎంపీటీసీలు రాంపల్లి కృష్ణగౌడ్, పాశం శివానంద్, మాజీ సర్పంచ్ రాంపల్లి నగేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వెంకటేశ, సతీశ్‌పవన్, శీను, ఆనంద్, వెంకట్, సత్యనారాయణ పాల్గొన్నారు.

షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

భువనగిరి అర్బన్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గురువారం అందజేశారు. బహర్‌పేట్‌లో పోచమ్మ ఆలయాన్ని ప్రారంభించి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. మైనారిటీ నాయకులు రషీద్, మజర్, అక్తర్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం వర్ధంతి

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 22 : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మలా వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, మండలాధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు జీలుగు సతీశ్, ఎడ్ల శ్రీను, ఆనంద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జీవితం ఆదర్శప్రాయం

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట : మల్లాపురంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 22 : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని మల్లాపురం దేవనాయకులమర్రి వద్ద గల సేవాలాల్ ఆలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో కలెక్టర్ హనుమంత్ కె.జెండగేతో కలిసి ప్రభుత్వ విప్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏడాది సేవాలాల్ జయంతిని పండుగలా నిర్వహిస్తామన్నారు. దేవనాయకులమర్రి వద్ద సేవాలాల్ ఆలయాన్ని పునరుద్ధరించనున్నట్లు, ఇందుకు సొంత నిధులు రూ.10 లక్షలు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం ఐచ్చిక సెలవుగా ప్రకటించిందని, వచ్చే ఏడాదిలోగా శాశ్వత సెలవుదినం ప్రకటించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, డీఆర్‌డీఏ ఏపీడీ సురేశ్, జడ్పీ సీఈఓ శోభారాణి, జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీటీసీ విజయ, తాసీల్దార్ వేంకటేశ్వర్లు, ఎంపీడీఓ నరేందర్‌కుమార్, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

సేవాలాల్ జీవితం స్ఫూర్తిదాయకం

భువనగిరి అర్బన్ : సేవాలాల్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహించారు. గిరిజన సంప్రదాయ పద్ధతిలో ముందుగా భోగ్ బండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ ఆశయాల సాధనకు కృషి చేయాలని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. జిల్లాకు చెందిన కేతావత్ సోమ్‌లాల్‌కు పద్మశ్రీ రావడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఇన్‌చార్జి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎంఏ కృష్ణన్, ఎంపీపీలు నిర్మల, రమేశ్, జిల్లా సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బానోతు రాములునాయక్, ఉపాధ్యక్షుడు ధరావత్ సతీశ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు గోపినాయక్, కోశాధికారి రాజేంద్రనాయక్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

స్వామి మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటు

● పార్టీ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్

రామన్నపేట, ఫిబ్రవరి 22 : బీఆర్ఎస్ లక్ష్మాపురం గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు గడ్డం స్వామి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మాపురంలో గడ్డం స్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎస్‌కే చాంద్, మండల నాయకులు నోముల శంకర్, మారోజు అనంతచారి తదితరులు ఉన్నారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా కోటేశ్

భువనగిరి సిటీ, ఫిబ్రవరి 22 : భువనగిరి పట్టణానికి చెందిన మేడి కోటేశ్ రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధిగా ఎన్నికైనట్లు దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్ మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చౌటుప్పల్, ఫిబ్రవరి 22 : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పుస్తెలతాడు అపహరణ

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 22 : రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడ నుంచి బంగారు పుస్తెలతాడును గుర్తుతెలియని దుండగుడు అపహరించుకెళ్లిన సంఘటన పట్టణంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన కడమంచి పుష్ప.. మీనానగర్‌లోని మన్నా చర్చికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుంది. మార్గమధ్యంలో అర్బన్‌కాలనీ గేటుదాటిన తరువాత నిర్మానుష్య ప్రదేశంలో గుర్తు తెలియని దుండగుడు ఒక్కసారిగా ఆమె మెడ నుంచి మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడును లాకొక్కని పరారయ్యాడు. బాధిత మహిళ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

చెన్నకేశవ ఆలయ చైర్మన్‌గా నర్సింహయాదవ్

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 22 : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ చెన్నకేశవ స్వామి ఆలయ నూతన చైర్మన్‌గా సన్న నర్సింహయాదవ్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మకర్తలుగా గోదాసు శ్రీశైలం, కొండమడుగు శ్రీకాంత్, ఊడుగు శ్రీకాంత్, బండారు వినోద్‌రెడ్డి, కుతాటి ప్రభాకర్, గొలనుకొండ మమత, బద్దం నర్సింహ, ఒంటెద్దు శేఖర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు తడక వెంకటేశ్, మర్రి నర్సింహారెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, పాక మల్లేశ్‌యాదవ్, గునగంటి రమేశ్‌గౌడ్, బండారు ప్రకాశ్‌రెడ్డి, నార్లకంటి రాంరెడ్డి, ఇట్టమోని మహేశ్, నరేందర్, చంద్రశేఖర్ రెడ్డి, మహేశ్, పోశయ్య పాల్గొన్నారు.

దొంగకు దేహశుద్ధి

బీబీనగర్, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని హనుమాన్‌వాడలో గొరుకంటి కాడెయ్య ఇంటికి గురువారం రాత్రి ఇద్దరు దొంగలు వచ్చారు. వారు నేరుగా ఇంటి లోపలికి ప్రవేశించడంతో ఇంట్లో ఉన్న వారు కేకలు వేశారు. దాంతో వచ్చిన వారిలో ఒకరు పరారు కాగా, మరొకరు స్థానికులకు చిక్కారు. దొరికిన వ్యక్తిని చితకబాది పోలీసులకు అప్పగించినట్టు స్థానికులు తెలిపారు. పిల్లలను ఎత్తుకెళ్లేందుకు వచ్చినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఆలేరు రూరల్ : కొలనుపాక జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 22 : మండలంలోని కొలనుపాక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అధికారులుగా విధులు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు ఖలీల్, సత్యవతి, లక్ష్మణ్‌నాయక్, సైదా, లింగ య్య, మాధవి లత, రేష్మ, స్వరూపరాణి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులుగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లింగ స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బండి భిక్షానికి నివాళి

అడ్డగూడూరు, ఫిబ్రవరి 22 : మండలంలోని లక్ష్మీదేవికాల్వకు చెందిన మాజీ సర్పంచ్ బండి భిక్షం అనారోగ్యంతో మరణించగా గురువారం ఆయన దశదిన కర్మలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొని భిక్షం చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్‌విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



లక్ష్మీదేవికాల్వ మాజీ సర్పంచ్ బండి భిక్షం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

మోత్కూరులోని ఇందిరానగర్ అంగన్‌వాడీలో విద్యార్థుల హాజరును పరిశీలిస్తున్న జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారి కృష్ణవేణి

మోత్కూరు, ఫిబ్రవరి 22 : మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి కృష్ణవేణి గురువారం పరిశీలించారు. ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అందిస్తున్న సేవల వివరాలను అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. హాజరు రికార్డులను పరిశీలించారు. కొండగడపలో ఇటుక బట్టీల్లో పని చేస్తున్న కార్మికులకు పిల్లల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ జోత్స్న, సూపర్ వైజర్ మంగమ్మ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కాపర్తి కవిత పాల్గొన్నారు.

బీబీనగర్ : సమావేశంలో మాట్లాతున్న ఎస్ఈ శ్రీనాథ్

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

● విద్యుత్ ఎస్ఈ శ్రీనాథ్

బీబీనగర్, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాపై జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో బీబీనగర్, బొమ్మలరామారం మండలాల విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందించే విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తొలగించాలని సూచించారు. సమావేశంలో బీబీనగర్ సబ్ డివిజన్ ఇంజినీర్ కృష్ణయ్య, బొమ్మలరామారం అసిస్టెంట్ ఇంజినీర్ సాయిదీప్, బీబీనగర్ అసిస్టెంట్ ఇంజినీర్ మనోహర్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

మోత్కూరు : యాసంగిలో వరికి విద్యుత్ వాడకం ఎక్కువగా ఉన్నందున సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని ట్రాన్స్‌కో భువనగిరి డీఈ మల్లికార్జున్ అన్నారు. మోత్కూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని ఏఈ, క్షేత్రస్థాయి అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా నిరంతరం చేయాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి మరమ్మతులు చేసి పునరుద్ధరించాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఏడీఈ బాలు, ఏఈలు హుస్సేన్, ఉమ, ప్రభాకర్‌రెడ్డి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో నిత్యోత్సవాలు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 22 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల నిత్యోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. గురువారం తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసింహులు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాలు ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. సుమారు గంటన్నరకు పైగా నిత్యతిరు కల్యాణతంతు జరిపారు. ప్రధానాలయంలో సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు చేపట్టారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా జరిగాయి.

ప్రజలు భక్తిభావం అలవర్చుకోవాలి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : సిరిపురంలో మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, ఫిబ్రవరి 22 : ప్రజలు భక్తిభావం అలవర్చుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని సిరిపురంలో జరుగుతున్న భ్రమరాంబిక మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణీబుచ్చిరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వారి కటాక్షం అందరిపై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు. ఆయన వెంట జడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్‌మోహన్, గంగుల రాజిరెడ్డి, జింకల ప్రభాకర్, పూస బాలకిషన్, రాపోలు నర్సింహ, అప్పం రామేశ్వరం, శ్రీనివాస్, వెంకటేశం, రమేశ్, సుక్క శ్రవణ్ పాల్గొన్నారు.

ధ్వజస్తంభం, విగ్రహాల ప్రతిష్ఠ

కనకదుర్గ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలో రూ.2కోట్లతో పునఃప్రతిష్ఠించిన కనకదుర్గ ఆలయంలో గురువారం ధ్వజస్తంభం, దేవాతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం కనులపండుగగా జరిగింది.

కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ నాగరాజు, ఆలయ నిర్మాణ దాతలు ఏనుగు సుగంధిని, సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

● 24న కల్యాణం, 25న రథోత్సవం, 26న చక్రతీర్థం

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 22 : పట్టణ పరిధిలోని రాయగిరిలో కొలువుదీరిన వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఈ నెల 27 వరకు జరుగనున్నాయి. ఐదు రోజులపాటు నిర్వహించే వేడుకలకు ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఉత్సవాలకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు.

ఐదు రోజులపాటు వేడుకలు..

శుక్రవారం సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామం నుంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్తారు. 24న స్వామి వారి కల్యాణం, 25న దివ్య రథోత్సవం, 26న చక్రతీర్థం, 27న స్వామివారికి శతఘటాభిషేకం నిర్వహించి తిరిగి సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా గ్రామానికి తీసుకెళ్లడంతో ఉత్సవాలు పరిసమాప్తి కానున్నాయి.

సుధాకర్ బట్టుకు రాష్ట్రస్థాయి అవార్డు

ఆత్మకూరు(ఎం) : అవార్డు అందుకుంటున్న సుధాకర్

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 22 : మండల కేంద్రానికి చెందిన తెలుగు సాహిత్య పరిశోధకుడు, రచయిత, అధ్యాపకుడు సుధాకర్‌బట్టుకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం అస్థిత్వ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అవార్డు కార్యక్రమంలో సుధాకర్ బట్టుకు ఉప్పల భాష సేవా అవార్డుతోపాటు పురస్కారం అందజేశారు. సుధాకర్ బట్టును మండలంలోని ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు అభినందించారు.

ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

● సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 22 : ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం షరతుల్లేకుండా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రెడ్డిబావిలో కందాల రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వేసవిలో నీటి కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు బండారు నర్సింహ, నాయకులు రవీందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, కిష్టయ్య, బాలయ్య, మోహన్, స్వామి, ప్రభాకర్‌రెడ్డి, మధుకృష్ణ, నందీశ్వర్, శ్రీశైలం, యాదయ్య, శ్రీను పాల్గొన్నారు.